గల్లంతైన వ్యక్తి మృతదేహం లభ్యం

విశాలాంధ్ర - పద్మనాభం: నాలుగు రోజుల క్రితం తగరపువలస వద్ద తన బావ త్రిమూర్తులు అంత్యక్రియలలో పాల్గొనడానికి వెళ్లి గోస్తనీ నదిలో స్నానానికి దిగి తమ్మిన శ్రీను అనే వ్యక్తి నదిలో కొట్టుకుపోయాడు. నాలుగు రోజులుగా అతని యొక్క బంధువులు పోలీస్ డిపార్ట్మెంట్ వారు, గజ ఈతగాళ్ళు ఎంత ప్రయత్నించినా ఆచూకీ లభించలేదు. కాగా శుక్రవారం ఉదయం మూలకుద్దు అనే గ్రామం వద్ద శరీరం నది ఒడ్డుకు కొట్టుకు వచ్చింది. తగరపువలసలోని డీసీఆర్ దుకాణంలో ఉద్యోగం చేసే ఈయనకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. గల్లంతైన వ్యక్తి లభ్యం కావడంతో కుటుంబీకులు, బంధువులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. మృతదేహాన్ని భీమిలి ప్రభుత్వ ఆసపత్రికి తరలించి పోస్టుమార్టం చేశారు. పోలీసు వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

నెలవారి నిత్యావసర సరుకులు కొనాల్సిందే...

- రెవెన్యూలో పెరిగిపోతున్న అవినీతి
- ఉన్నతాధికారులకు సకల మర్యాదల
- పేరిట నెలవారి వసూళ్లు
- కలకలం రేపిన ఆర్డీవో శ్రీలేఖ లేఖ

ఆర్డీఓ శ్రీలేఖ

డీఆర్వో భవాని శంకర్

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: రెవెన్యూ శాఖలో అవినీతి అడుగడుగునా పెరిగిపోతుంది. విశాఖ లాంటి భూములు ఖరీదైన జిల్లాల్లో రెవెన్యూ అధికారులకు సకల మర్యాదలు క్రింది స్థాయి సిబ్బంది సమకూర్చాల్సిందే. విశాఖ జిల్లాలో ఉన్న 11 మండలాల తహశీల్దార్లు నెలవారి మామూలు ఇవ్వాల్సిందే. ప్రోటోకాల్ ఖర్చుల పేరిట కలెక్టరేట్ నుంచి, ఆర్డీవో కార్యాలయాలు నుండి నిత్యం చిట్టా తాకీదులు వస్తూనే ఉంటాయని పలువురు రెవెన్యూ సిబ్బంది తెలియజేశారు. భీమిలి, విశాఖపట్నం ఆర్డీవో కార్యాలయాల నిర్వహణ బాధ్య తలు కింద స్థాయి సిబ్బందే చూడాల్సిన పరిస్థితి నెలకొందని తెలుస్తుంది. తాజాగా విశాఖ జిల్లా రెవెన్యూ అధికారి (డీఆర్వో)కు ఉప్పు నుంచి పప్పు వరకు నిత్యవసర సరుకులు నెల నెల కొనాల్సి వస్తుందని, ఈ భారం అంతా తన పరిధిలో ఉన్న తహశీల్దార్ల కార్యాలయాలపై పడుతుందని విశాఖపట్నం ఆర్డీవో శ్రీలేఖ జిల్లా కలెక్టర్‌కు లేఖ రాయడం రెవెన్యూ వర్గాల్లో తీవ్ర కలకలమే రేపింది. మరోసారి రెవెన్యూలో అవినీతిని రుజువు చేసేలా ఉన్నతాధికారులకు నెలవారి ముడుపులు, మర్యాదలు ఎలా చేస్తున్నారో తేటతెల్లం చేసేలా ఈ లేఖ సారాంశంగా మిగిలింది. ప్రతినెల 20,000 విలువ చేసే కిరాణా సామాగ్రి పంపాల్సి వస్తుందని, అంతేకాకుండా శ్రీకాకుళం జిల్లాలోని డీఆర్ఓ కుటుంబాన్ని కూడా ప్రతినెలా కిరాణా సామాగ్రి పంపించాల్సిన దుస్థితి నెలకొందని ఆమె లేఖలో కలెక్టర్‌ను వేడుకుంది. ప్రధానంగా చినగదిలి (విశాఖ రూరల్) సీతమ్మధార, పద్మనాభం, ఆనందపురం, భీమిలి, గాజువాక, పెందుర్తి, తహశీల్దార్ కార్యాలయాల్లో నిత్యం కాసుల పంట కురుస్తుంది. ప్రతి పనికి తహశీల్దార్ కార్యాలయాల్లో రేటు కట్టి సిబ్బంది వసూలు చేస్తున్న నేపథ్యంలోనే ఉన్నతాధికారులు వారి వద్ద నెలవారి వసూళ్లతోపాటు, సరుకుల లిస్టును కూడా అప్పజెప్పి సమకూర్చాలని చెప్పడం అవినీతికి నిలువుటద్దంగా తెలియ జేస్తుంది. ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం పేరుతో అనేకమంది భూకబ్జాదారులు రెవెన్యూ అధికారులను పెంచి పోషిస్తున్నారు. వారికి కార్లు, బంగ్లాలు సైతం కట్టబెడుతున్నారు. ఇప్పుడు తాజాగా ఓ జిల్లా రెవెన్యూ అధికారికే క్యాంపు కార్యాలయం ఖర్చుల పేరిట ఎంత భారీగా డిమాండ్ పెట్టడం ఎంతవరకు సమంజసమని చర్చనీయాంశంగా వాస్తవంగా ఒక రెవెన్యూ విభాగంలోనే కాకుండా అనేక శాఖలో ఇదే తంతు నడుస్తుంది. క్రింది స్థాయి అధికారులు భారీగా వసూల చేస్తున్న నేపథ్యంలోనే ఉన్నతాధికారులు వారి నుంచి నెలవారి నిర్వహణ బాధ్యతలు మోయాల్సి వస్తుందని తెలుస్తుంది.

దీపావళి దుకాణాలపై జీఎస్టీ బాంబు

- రూ.10 వేలు కడితేనే దుకాణానికి పర్మిషన్
- ఓ పక్క జీఎస్టీపై ప్రభుత్వాలు ప్రచారం
- మరోపక్క సామాన్యుల వ్యాపారాలపై బాదుడే బాదుడు



విశాలాంధ్ర బ్యూరో- విశాఖపట్నం: దేశంలో జీఎస్టీ 2.0 పేరిట భాకా ప్రచారాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహిస్తూనే ఉన్నాయి. ధరలన్నీ చౌక ధరకే దొరుకుతాయని వస్తువులు కొనుగోలు చేయవచ్చునని ప్రచారాలు చేస్తూ ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేస్తూ ప్రదర్శనలు కూడా చేస్తున్న నేపథ్యంలో సామాన్య నిరుద్యోగ వ్యాపారులు చేసుకుంటున్న వ్యాపారాలపై జీఎస్టీ బాదుడు నెత్తిమీద పిడుగులా మారింది. తాజాగా దీపావళి సరుకులపై ఓవక్క జీఎస్టీ ధరలు అమలు చేస్తుండగా, మరోవక్క దీపావళి దుకాణాలు ఏర్పాటుకు జీఎస్టీ కట్టాల్సిందేనని అధికారులు మెడపై కత్తి పెట్టి వసూలు చేస్తున్నారని వ్యాపారులు లబోదిబోమంటున్నారు. ఏయూలో దాదాపు 150 దుకాణాలకు అనుమతులు ఇచ్చారని, అయితే అధికారికంగా షాపునకు 10 వేలు ముందు జీఎస్టీ కడితేనే, ఫైర్, పోలీస్, జీవీఎంసీకి కట్టాల్సిన మరో చలానాలు కట్టించుకొని పర్మిషన్ ఇస్తామం టున్నారని వ్యాపారులు తెలిపారు. ఏయూలో మరో వేదికలో పక్కనే జీఎస్టీపై ఎగ్జిబిషన్ పెట్టి మరి అధికారి యంత్రాంగం విస్తృత ప్రచారాన్ని నిర్వహిస్తోంది. ఆ ప్రచారానికి వాస్తవానికి పొంతన లేకుండా జీఎస్టీ అధికారులు వ్యవహరిస్తున్నారని వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలా దీపావళి దుకాణదారుల దగ్గరే కాకుండా అనేక వ్యాపారస్తులు ఈ రకంగానే ఆందోళన చెందు తున్నారు. కొనుగోలుదారులకు, వినియోగ దారులకు ఇంకా జీఎస్టీ మోత భారీగానే ఉందని అనేకమంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అనేక వ్యాపార సంస్థలు జీఎస్టీ పేరిట ఇంకా వినియోగదారులపై భారం మోపుతున్నారని వీటిని నియంత్రించాల్సిన అధికారులే జీఎస్టీ చెల్లించాలని డిమాండ్ చేయడంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

ఈ ధరలన్నీ దీపావళి సామాగ్రి కొనుగోలుదారులపైనే వ్యాపారులు వేస్తారని, తద్వారా దీపావళి సామాగ్రి ధరలు ఆకా శాన్ని అంటుతాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మొదలైన వసూళ్ల పర్వం

మొత్తానికి ఏయూలో దీపావళి దుకాణాల దందా ప్రారంభమైంది. ఓ నేత రంగ ప్రవేశంతో దుకాణదారులకు అనుమతులు మంజూర య్యాయి. దీంతో అసోసియేషన్ నేతలు షాపునకి లక్ష రూపాయలు చొప్పున కనీసం వసూళ్లకు నడుం బిగించారని ప్రచారం విస్తృతంగా సాగుతుంది. అధికారులకు, రాజకీయ నేతలకు ముడుపులు ఇవ్వాలని భారీగానే వసూళ్లకు తెర లేపారని తెలుస్తోంది.

బాణసంచా విక్రయాల్లో నిబంధనలు పాటించాలి

విశాలాంధ్ర - భీమిలి: దీపావళి పండుగ సందర్భంగా బాణసంచా విక్రయాలలో నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని భీమిలి సీఐ తిరుమలరావు అన్నారు. శుక్రవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ తగరపువలస శివాలయం ప్రాంతంలో 17 బాణసంచా దుకాణాలు, భీమునిపట్నంలో బీచ్ దగ్గరలో 4 దుకాణాలకు అనుమతి లభించినట్లు చెప్పారు. బాణసంచా దుకాణం నుంచి వేరొక దుకాణానికి 15 మీటర్ల దూరం తప్పనిసరిగా ఉండాలన్నారు. అదేవిధంగా గ్రీన్ కాకర్స్ అమ్మే దుకాణదారులు దుకాణం మధ్య పది అడుగుల దూరం పాటించాలన్నారు. విక్రయదారులు బాణసంచా కొని ఇంటికి తీసుకుని వెళ్ళేటప్పుడు చిన్నపిల్లలకు వాటిని దూరంగా సేఫ్టీ స్థలంలో పెట్టాలన్నారు.

రోడ్డు ప్రమాదంలో నవ వధువు మృతి

విశాలాంధ్ర - అగనంపూడి: కూర్మన్నపాలెం జంక్షన్‌లో స్కూటీపై వెళ్తున్న దంపతులను ఆర్టీసీ బస్సు ఢీకొంది. పెదగంట్యాడ మండలం సీతానగరం గ్రామానికి చెందిన ఉమా దేవి, పైడిరాజుకి నాలుగు నెలలు కిందట వివాహం జరిగింది. రోడ్డు ప్రమాదంలో నవ వధువు మృతితో కుటుంబం శోకసంద్రలో మునిగిపోయింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కెమికల్ ట్రీట్మెంట్ పనులు పూర్తి

విశాలాంధ్ర -సింహాచలం: ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహ లక్ష్మీనృసింహ స్వామివారిని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, వెంకటేశ్వర (వెంకీ) ట్రస్ట్ బృందం దర్శించుకుంది. స్వామివారి దర్శనం తర్వాత పూణేకు చెందిన లార్డ్ వేంటేశ్వర చారిటబుల్ అండ్ రిలీజియస్ ట్రస్టు ఇప్పటికే శ్రీకాళహస్తి, శ్రీశైలం దేవస్థానాల్లో మరమ్మతు పనులు చేసింది. దాంతో ఆ సంస్థ ప్రతినిధులు వేంకటేశ్వరరావు, జమీల్ గత ఏడాది నవంబరులో సింహాచలం వచ్చి ఆలయ పైకప్పు, ఇతర ప్రదేశాలను పరిశీలించటం జరిగిందని గంటా శ్రీనివాసరావు, స్థానిక కార్పొరేటర్ వరాహ నరసింహం తెలిపారు. శాస్త్రపరంగా కూడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా కెమికల్ ట్రీట్మెంట్ ద్వారా సిమెంట్తో సంబంధం లేకుండా కరక్కాయ, తేనె కొన్ని మూలికలు మాత్రమే ఉపయోగించి పనులు పూర్తి చేశారు. ప్రధాన ఆలయంతో పాటు వంటశాల, కల్యాణ మండపంలో కెమికల్ ట్రీట్మెంట్ పనులు చేసారు. కాగా ఆలయ చరిత్ర, శిల్పశాస్త్రానికి ఎలాంటి విఘాతం కలగకుండా పనులు జరిగాయి అని గంటా , సంస్థ అధినేత ముని రెడ్డి తెలిపారు. ట్రీట్ మెంట్ పనులు పూర్తి చేసిన పూర్తి వివరాలను ఇంచార్జ్ కార్యనిర్వహణాధికారి వి త్రినాధరావుకు అప్పగించారు.



ప్రారంభమైన ఎస్‌జీఎఫ్ క్రీడలు

విశాలాంధ్ర - ఆనందపురం: ఆనందపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో క్రీడా పోటీలు ఘనంగా ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ డాక్టర్ మజ్జి శారదా ప్రియాంక, ఎస్ఎంసి చైర్మన్ లక్ష్మి, ఎంపీటీసీ రమాదేవి పాల్గొని క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంలో పలువురు మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతో పాటు క్రీడల ప్రాముఖ్యతను వివరించారు. పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు నరసింహ మూర్తి, ప్రసాద్ బుజ్జి తదితరుల పర్యవేక్షణలో, ప్రధానోపా ధ్యాయులు కామేశ్వరరావు, భాస్కరరావు, ముత్యాల నాయుడు శంకర్రావు విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేశారు. శుక్రవారం అండర్ 14 బాలల విభాగంలో కబాడీ, వాలీబాల్, త్రో బాల్, కోకో రన్నింగ్ వంటి పోటీలు నిర్వహించబడ్డాయి. మండలంలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ క్రీడా పోటీలు ఈ నెల 24 వరకు కొనసాగనున్నట్లు అధికారులు తెలిపారు.

కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి కోరాడ రాజబాబు, వైయస్సార్సీపి వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంకట్రావు, ఎంఈఓ జోగేంద్ర రావు గంగరాజు, స్కూల్ కమిటీ చైర్మన్ బి లక్ష్మి, వేములవలస పిఏసిఎస్ చైర్మన్ రౌతు నాగరాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుప్ప రామలక్ష్మి, ఎంపీటీసీ కొట్యాడ రమాదేవి రెడ్డి బాబు , కొట్యాడ సత్యమూర్తి సిహెచ్ సూరిబాబు,వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దివిస్ కంపెనీలో విషవాయువు లీక్

- అస్వస్థతకు గురైన ఇద్దరు కార్మికులు
- కార్మికులను పరామర్శించిన సందీప్ పంచకర్ల

విశాలాంధ్ర - తగరపువలస: స్థానిక తగరపువలస దివిస్ కంపెనీలో గురువారం సాయంత్రం శాంపిల్స్ కలెక్ట్ చేస్తుండగా విష వాయువు వెలువడి ఇద్దరు కార్మికులు అస్వస్థతకు గుర య్యారు. వెంటనే తోటి కార్మికులు దివిస్ యాజమాన్యం కార్మికులను అపోలో ఆసుపత్రికి తరలించి చికిత్స చేయిస్తున్నారు. దీనికి సంబంధించి భీమిలి సీఐ తిరుమలరావు శు క్రవారం వెల్లడించిన వివరాలు ఇలా ఉన్నాయి. దివిస్‌లో ల్యాబ్ టెక్నిషియన్‌గా పనిచేస్తున్న తణుకుకు చెందిన విల్లా విజయ్ కుమార్ (23), ఏలూరుకు చెందిన కొప్పిశెట్టి వినయ్ కుమార్ (24) కర్మాగారంలో రసాయనాల శాంపిల్స్ తీస్తున్న క్రమంలో అకస్మాత్తుగా రసాయిన వాయువులు లీక్ అవ్వడంతో వారిద్దరూ ఆపస్మారక స్థితిలోకి వెళ్లిపోయారు. వెంటనే సిబ్బంది స్పందించి చికిత్స నిమిత్తం వారిని స్థానిక తగరపువలస వద్ద గల ఓ ప్రయివేట్ ఆసుపత్రిలో చేర్పించారు. అయితే అక్కడ మెరుగుపడక పోవడంతో వారిని వైజాగ్ అపోలో ఆసుపత్రిలో చేర్పించారు. జరిగిన ప్రమాద ఘటనలో అనారోగ్యానికి గురైన కార్మికులను ఏపీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్ సందీప్ పంచకర్ల, కాలుష్య నియంత్రణ మండలి అధికారులు ఆసుపత్రికి వెళ్లి పలకరించి బాధితులకు అవసరమైన మెరుగైన చికిత్స అందించాలని వైద్యు లకు తెలిపారు. ఈ సంఘటన సమయంలో జరిగిన వాస్తవ విషయాలను, ప్రమాదం జరిగిన తీరును క్షతగాత్రులను అడిగి తెలుసుకున్న వివరాలను గౌరవ అటవీ, పర్యావరణ శాఖ మంత్రి, రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు అందజేయడం జరుగుతుందని తెలిపారు.

పారిశుద్ధ్య పనులు పరిశీలించిన జీవీఎంసీ కమిషనర్



విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: రాత్రి పారిశుద్ధ్య పనులు చిత్తశుద్ధితో నిర్వహించాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ జీవీఎంసీ పారిశుద్ధ్య కార్మికులను ఆదేశించారు. గురువారం అర్ధరాత్రి ఆయన సిరిపురం దత్ ఐలాండ్ వద్ద పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ పారిశుద్ధ్య కార్మికులతో మాట్లాడుతూ రాత్రి నిర్వహించే పారిశుద్ధ్య పనులు సక్రమంగా చిత్తశుద్ధితో నిర్వహించాలని ఆదేశించారు. ఒక్కొక్క పారిశుధ్య కార్మికుడు ఎంత పరిధిలో విధులు నిర్వహిస్తున్నారని ,ఏ సమయం నుండి ఏ సమయం వరకు విధుల్లో ఉంటున్నారని ఆరా తీశారు. వారికి అందాల్సిన పనిముట్లు, జీతభత్యాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. రాత్రి పూట నిర్వహించే పారిశుధ్య పనులతో నగరం మరింత సుందరంగా కనిపిస్తుందని అన్నారు.

నిబంధనలను అతిక్రమించిన వారిపై చర్యలు

విశాలాంధ్ర - భీమిలి: జీవీఎంసీ కమినషర్ ఆదేశాల మేరకు జోన్-1 భీమిలి పరిధిలో వ్యాపారస్తులు పాలిథిన్ సంచులను వినియోగించిన, షాపుల వద్ద రెండు డస్ట్ బిన్లు ఉపయోగించకపోయినా, వెయ్యి రూపాయల నుంచి 5000 రూపాయల వరకు జరిమానా విధించబడుతుందని జోనల్ కమిషనర్ తెలిపారు. శుక్రవారం ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. ట్రేడ్ లైసెన్స్ లేకుండా వ్యాపారం చేసిన వారి యొక్క షాప్ సీజ్ చేయబడుతుందన్నారు. ఏ దుకాణాల్లోను ప్లాస్టిక్‌ను వినియోగించరాదని అన్నారు. ప్రతీ దుకాణం వద్ద డస్ట్‌బిన్‌లు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. నగర పరిశుభ్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. కావున జీవీఎంసీ వారి నియమ నిబంధనలను ప్రతి షాప్ వారు తప్పకుండా పాటించాలన్నారు.

LOST PASSPORT NOTIFICATION

This is to inform the public that I lost my passport (M6097031) on the evening of 28th September, while travelling by two-wheeler from Park Hotel to the Registrar's Office, Andhra University. Should anyone find the said passport, I kindly request that it be returned to the following address: GVS VARUN, FLAT NO.203, **GANNI RESIDENCY,** ABIDNAGAR, VISAKHAPATNAM-530016.

IN THE HONOURABLE COURT OF THE ADDL, SENIOR CIVIL JUDGE AT ANAKAPALLI

E.P. 9/2024 in O.S. 279/2014

Between: Maturu Trinadha Rao .... D.Hr

And: Sri Ganisetty Nagababu J.Dr

NOTICE TO J.Dr:

Sri Ganisetty Nagababu, S/o Ramana Hindu, Aged about 45 Years, Business, D.No.4-60-1, Law sons Bay Colony, Visakhapatnam

Please take notice that the above E.P. filed by the D.Hr against the J.Dr under order 21 rule 64 & 66 of CPC to bring the Mortgaged Property to sale in public auction for realization of the Decretal amount and costs with stands posted to 03-11-2025 for your appearance.

You should appear before the above court at 10-30 A.M failing which the above matter would be decided in your absence.

(BY ORDER OF HONOURABLE COURT OF THE PRL. ADDL. SENIOR CIVIL JUDGE AT ANAKAPALLI)

VISAKHAPATAM,
DATE 17-10-2025

SV PRASAD
ADVOCATE
Mobile No.9848561109

సాంకేతిక రంగంలో స్వయం సమృద్ధి సాధించాలి

డి.ఆర్.డి.ఓ డాక్టర్ ఆర్.వి.హర ప్రసాద్



విశాలాంధ్ర - విశాఖపట్నం: సాంకేతిక రంగంలో స్వయం సంవృద్ధి సాధించాలని, స్వదేశీ సాంకేతిక ప్రగతి శరవేగంగా జరుగుతోందని డి.ఆర్.డి.ఓ డైరెక్టర్ జనరల్ (ఎన్.ఎస్.ఎం) డాక్టర్ ఆర్.వి.హర ప్రసాద్ అన్నారు. ఆంధ్ర విశ్వవిద్యాలయంతో ఎన్.ఎస్.టి.ఎల్ సంయుక్తంగా నిర్వహిస్తున్న అకడమిక్ కాన్ఫరెన్స్- 2025ను శుక్రవారం అయిన ఏ.యూ కన్వెన్షన్ సెంటర్లో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత్ నవతరం, భవిష్యత్ సాంకేతికతలపై పూర్తిస్థాయిలో పట్టు సాధిం చాల్సిన అవసరం ఉందని సూచించారు. ఇటీవల జరిగిన ఆపరేషన్ సింధూర్‌లో భాగంగా డ్రోన్ దాడులను సమర్థవంతంగా ఎదుర్కొన్నామని తెలిపారు. భవిష్య సవాళ్లకు అనుగుణంగా మన దేశీయ సాంకేతిక వ్యవస్థలను బలోపేతం చేయాల్సిన అవస రాన్ని వివరించారు. నీటి లోపల లోతైన ప్రదేశంలో సమాచారాన్ని సంగ్రహించి, విశ్లేషించే నూతన వ్యవస్థలు, స్టెల్త్ టెక్నాలజీ, సెన్సార్లు వంటివి దేశీయంగా అభివృద్ధి చేయడం, వినియోగించడం జరుగుతోందని తెలిపారు. ఏయూ ఉపకులపతి ఆచార్య జి.పి.రాజశేఖర్ మాట్లాడుతూ సాంకేతికతలో స్వీయ వికాసం కలిగి ఉండాలని సూచిం చారు. డీఆర్డీఓ డైరెక్టర్ జనరల్ డాక్టర్ మను కోరుల్లా వర్చువల్ విధానంలో సమా వేశాన్ని ఉద్దేశించి మాట్లాడారు. రానున్న రోజుల్లో 100 పేటెంట్లు సాధించడం లక్ష్యంగా కలిసి పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌టీఎల్ డైరెక్టర్ అబ్రహం వర్గీస్, ఏయూ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య జి.శశిభూషణ రావు, కార్యక్రమ సమన్వయకర్త ఆచార్య టి.వి.కె.భాను ప్రకాష్, ఏ.ఐ.ఓ-ఎన్.ఎస్.టి.ఎల్ శాస్త్రవేత్త విఎఫ్ సాజీ, డిప్యూటీ ఏ.ఐ.ఓ-శాస్త్రవేత్త టి.వేణుగోపాల రావు, డి.ఆర్.డి.ఓ శాస్త్రవేత్తలు రాజేష్ యాదవ్ తదితరులు ప్రసంగించారు.

సిమెంట్ గ్రైండింగ్ యూనిట్ ఏర్పాటు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి

విశాలాంధ్ర - పెదగంట్యాడ: జనావాసాల దగ్గరలో ఏర్పాటు చేయనున్న అదానీ అంబుజా సిమెంట్ గ్రైండింగ్ యూనిట్ ఏర్పాటును సీపీఐ తీవ్రంగా నిరసిస్తుందని తక్షణమే సిమెంట్ గ్రైండింగ్ యూనిట్ ఏర్పాటు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు జి.ఆనంద్ డిమాండ్ చేశారు. శుక్రవారం 64వ వార్డు గంగవరంలో సీపీఐ శ్రేణులు సిమెంట్ గ్రైండింగ్ యూనిట్ ఏర్పాటును నిరసిస్తూ ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు జి.ఆనంద్ మాట్లాడుతూ ఇప్పటికే గంగవరం పోర్టు వల్ల ఈ ప్రాంతం కాలుష్యమైందని, సిమెంట్ గ్రైండింగ్ యూనిట్ ఏర్పాటైతే గాజువాక నియోజక వర్గం అంతా బూడిదమయం అవుతుందని అన్నారు. అధికారులు తక్షణమే స్పందించి అదానీ అంబుజా సిమెంట్ గ్రైండింగ్ యూనిట్ ఏర్పాటు ప్రక్రియను నిలిపివేయాలని, లేని పక్షంలో ప్రజల ఆగ్రహానికి గురి కాక తప్పదని హెచ్చరించారు. ఈ ప్రచార కార్యక్రమంలో సీపీఐ నాయకులు పల్లేటి పోలయ్య, కె.పోత య్య, పెదపూడి దుర్గారావు, పేర్ల సోమేష్, పి.శివ, యూ.ఈశ్వరరావు పాల్గొన్నారు.

జీఎస్టీ సేల్ స్టాళ్లను సందర్శించిన కలెక్టర్

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: సూపర్ జీఎస్టీ.. సూపర్ సేవింగ్స్‌లో భాగంగా జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ, సెట్విస్ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం పాండురంగాపురంలోని జిమ్నాస్టిక్ ఇండోర్ స్టేడి యంలో ఎగ్జిబిషన్ కమ్ సేల్ ఏర్పాటు చేశారు. ఇక్కడ క్రీడా పరికరాలను, హస్త కళలకు సంబం ధించి వస్తువులను ప్రదర్శనలో ఉంచారు. క్రీడాకారులు, సాధారణ పౌరులు వాటిని కొనేం దుకు, వీక్షించేందుకు ఆసక్తి కనబరిచారు. ఈ క్రమంలో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ సంబంధిత ఎగ్జిబిషన్‌ను సందర్శించారు. అక్కడ అందుబాటులో ఉంచిన క్రీడా పరికరాలను, హస్త కళలకు సంబంధించిన వస్తువులను పరిశీలించారు. కార్యక్రమం నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేసిన ఆయన నిర్వాహకులను అభినందించారు. కార్యక్రమంలో జిల్లా క్రీడా అధికారి వెంకటేశ్వ రరావు, సెట్విస్ సీఈవో కవిత పాల్గొన్నారు.

ప్రతీ రంగంలో విశాఖ అగ్రస్థానంలో ఉండాలి: ఎంపీ శ్రీభరత్



విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: విశాఖపట్టణం జిల్లా అన్ని రంగాల్లో ముందంజలో ఉండాలని, ఆ దిశగా అధికారులంతా ప్రత్యేక కృషి చేయాలని స్థానిక ఎంపీ శ్రీభరత్ నిర్దేశించారు. ఎన్నో కంపెనీలు వస్తున్న నేపథ్యంలో మౌలిక వసతులు అభివృద్ధి చేయటంలో, వివిధ పథకాల ద్వారా ప్రజలకు లబ్ధి చేకూర్చటంలో, నిర్దే శిత లక్ష్యాలు సాధించటంలో ప్రథమ స్థానంలో ఉండేలా చర్యలు తీసుకోవాల్సి ఉందని పేర్కొన్నారు. కలెక్టరేట్ మీటింగు హాలులో శుక్రవారం జరిగిన దిశా (జిల్లాస్థాయి అభివృద్ధి సమన్వయ - మానటరింగ్ కమిటీ) సమా వేశంలో కేంద్ర ప్రాయోజిత పథకాల అమలు తీరు తెన్నులపై, క్షేత్రస్థాయి పరిస్థితులపై సుదీర్ఘంగా సమీ క్షించారు. జిల్లాలో చేపట్టబోయే అభివృద్ధి ప్రాజెక్టులు, భవిష్యత్తు కార్యాచరణ, ఇతర అంశాలపై చర్చించారు. ముందుగా గత సమావేశంలో చర్చించిన అంశాలు తీసుకున్న చర్యల గురించి అధికారులను ఆరా తీశారు. ముందుగా అజెండా అంశాలను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ వివరించారు. విశాఖ పార్లమెంటు స్థానం పరిధిలో చేపట్టబోయే అభివృద్ధి ప్రాజెక్టులను నిర్ణీత కాలంలో పూర్తి చేయాలని, ముఖ్యంగా జాతీయ రహదారులను.. నగర రహదారులకు అనుసంధానం చేసే ప్రక్రియలను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో అమలు చేస్తున్న పథకాల తాలూక ఫలాలు అందరికీ అందేలా చర్యలు తీసుకోవాలని, కొత్తగా ప్రవేశపెట్టబోయే పథకాల గురించి ప్రజల్లో అవగాహన కల్పించాలని చెప్పారు. టిడ్కో గృహ సముదాయాల్లో వసతులు కల్పించాలన్నారు. విద్యా పరంగా కేరళ, తమిళనాడు వంటి రాష్ట్రాలతో పోటీపడి పని చేయాలని నిర్దేశించారు. తుఫానులు, వర్షాల సమయంలో రక్షణ ఉండేలా గ్రేట్ గ్రీన్ వాల్ పేరుతో నాటే మొక్కల విధానాన్ని కొనసాగించాలన్నారు. సమావేశంలో భాగంగా ప్రభుత్వ విప్, పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గణబాబు, ఉత్తర ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు పలు ప్రజా సమస్యలను ప్రస్తావించారు. టిడ్కో గృహ సముదాయాల్లో వసతులు కల్పించి లబ్ధిదారులకు అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్, జడ్పీ సీఈవో, దిశా కన్వీనర్ నారాయణమూర్తి, వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ, విశాఖపట్నం
పబ్లిక్ నోటీసు

రేఖ సంఖ్య: 15/2015/ACP-IV, తేది 17.10.2025

సూచిక: 1) గవర్నమెంట్ మెమో నెం. 2250050/M2/2023, తేది 30.10.2023
2)GO.MS.No.4 MA & UD, తేది 09.01.2025
3) కమిషనర్ జీవీఎంసీ నోట్ ఆమోదము తేది: 13.10.2025

కమిషనర్, మహా విశాఖ నగరపాలక సంస్థ విశాఖపట్నం వారు జగదాంబ కూడలి నుంచి రాణీ విక్టోరియా బొమ్మ కూడలి వరకు 18.00 మీటర్ల వెడల్పు గల మాస్టర్ ప్లాన్ రహదారి అభివృద్ధి ప్రణాళికను ఆమోదించియున్నారు. ప్రతిపాదిత రహదారి అభివృద్ధిని చూపుతూ రోడ్డు అభివృద్ధి ప్రణాళికను నిబంధనలు అనుసరించి ప్రతిపాదిత 18.00 మీటర్ల రోడ్డు, విశాఖపట్నం జగదాంబ కూడలి నుంచి రాణీ విక్టోరియా బొమ్మ (గోదావరి వార్డులోని బ్లాక్ నెం. 3,4,5,8,9 మార్కెట్ వార్డు బ్లాక్ నెం. 6,7,8,10,11,13,17, సీతరామస్వామి టెంపుల్ వార్డు బ్లాక్ నెం.1,9,10 శివాలయం టెంపుల్ వార్డు బ్లాక్ నెం.1,4,5 చెంగలరావు పేట వార్డు బ్లాక్ నెం. 1,2 మహారాణీపేట వార్డు బ్లాక్ నెం.18,19,20,21,22 రహదారి అభివృద్ధి ప్రణాళిక తయారు చేయడమైనది. ఆమోదించబడిన మాస్టర్ ప్లాన్ 2041 నందు సదరు రోడ్డు 18 మీ. జీవోఎంఎస్ నెం.136 MA & UD తేది.8.11.2021. ఈ కార్యాలయం తరపున ప్రస్తుతం 18.00 మీటర్ల వెడల్పు రహదారి అభివృద్ధి ప్రణాళిక RDP.No. 03/2023/ACP-IV/GVMC ఆమోదించియున్నారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు టిడిఆర్‌లు ఆమోదము కొరకు నూతన నిబంధనలు జారీ చేసియున్నారు. (Govt. Memo.No.2250050/M2/2023, Dt.30.10.2023)

క్రమ సంఖ్య	ఆర్.డి.పి.నెం.	పేరు	సర్వే నెం.	విస్తీర్ణం చ.మీలలో
1	RDP.No.03/2023/ACP	Vanapalli Sadhu rao	70P, Block 2 Changalraopeta ward	2.52
2	RDP.No.03/2023/ACP	Talat Jabeen & others	360P,365-5 (B9, Godevari Ward)	21.70

ప్రభుత్వం వారు నూతనంగా నిబంధన ప్రకారం జగదాంబ కూడలి నుంచి రాణీ విక్టోరియా బొమ్మ కూడలి వరకు రోడ్డు వెడల్పు చేయడంలో కోల్పోయిన నిర్వాసితులు మరియు టీడీఆర్ ఇచ్చు విషయమై ఏమైనా యాజమాన్య అభ్యంతరములు/సూచనలు ఉన్నయెడల జీవీఎంసీ ద్వారా ఈ నోటిఫికేషన్ వెలువడిన తేది నుండి 15 రోజులలోపు జీవీఎంసీ వారికి తెలియజేయవలెను. లేనియెడల స్థల యజమానులకు టీడీఆర్ జారీ విషయమై నిబంధనల ప్రకారం తదుపరి ఆమోదించబడునని తెలియజేయడమైనది.

సం/- కమిషనర్, జీవీఎంసీ

ప్రభుత్వాసుపత్రిని సందర్శించిన వినియోగదారుల సంఘం

విశాలాంధ్ర - భీమిలి: భీమిలి వినియోగదారుల సంఘం సభ్యులు శుక్రవారం భీమిలి ప్రభుత్వాసుపత్రిని సందర్శించారు. అక్కడ సిబ్బంది వసతి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు వైద్య సదుపాయాలు కల్పించడానికి కావలసిన వనరులను అడిగి తెలుసుకున్నారు. ప్రధాన వైద్యునితో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు కె.ఎస్.నాయుడు, ఇతర సభ్యులు భీమారావు, లక్ష్మణ రావు, జోగారావు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో దీక్షారంబ్ కార్యక్రమం

విశాలాంధ్ర - భీమిలి: స్థానిక ఎస్ వి ఎల్ ఎన్ ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మొదటి సంవత్సరం విద్యార్థులకు యుజిసి గైడ్లైన్స్ ప్రకారం ప్రతీ సంవత్సరం దీక్షారంబ్(స్టూడెంట్ ఇండక్షన్ ప్రోగ్రామ్) కార్యక్రమం నిర్వహించి, కొత్తగా వచ్చిన విద్యార్థులకు అన్ని విషయాల్లో అవగాహన కల్పించారు. అదేవిధంగా ఈ సంవత్సరం జాయిన్ అయిన విద్యార్థులకు దీక్షారంబ్ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్ గా విచ్చేసిన రిటైర్డ్ లెక్చరర్ ఉపేంద్ర మాట్లాడుతూ

విద్యార్థులు యొక్క ఆలోచనలు లక్ష్యాలు ఉన్నత స్థాయిలో ఉండాలని వాటిని సహకారం చేసుకోవడానికి క్రమశిక్షణతో ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమమును కళాశాల ప్రిన్సిపల్ పి.సురేఖ ప్రారంభము చేసి, విద్యార్థులకు కళాశాలలో ఉన్న సిబ్బందిని, వనరులను విద్యార్థులకు పరిచయం చేసే కళాశాలలో అనుభవజ్ఞులైన అధ్యాపకులు ఉన్నారని కళాశాలలో విద్యార్థులకు అవసరమైన అన్ని వసతులు ఉన్నాయని వాటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని వారి యొక్క భవిష్యత్తుకు బంగారు బాట్లు వేసుకుంటారని ఆమె ఆశించారు. ఈ కార్యక్రమానికి వైస్ ప్రిన్సిపాల్ సీహెచ్ విష్ణుమూర్తి, ఐ క్యు ఎ సి కోఆర్డినేటర్ శ్రీ ప్రసాద్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ఆదర్శలో హృదయశ్వాసకోశ పునరుజ్జీవనం అవగాహన సదస్సు

విశాలాంధ్ర - పెందుర్తి: పెందుర్తి ఆదర్శ డిగ్రీ కళాశాలలో హృదయ శ్వాసకోశ పునరుజ్జీవనం (సీపీఆర్) అవగాహన సదస్సు నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎన్.ఇ. ఫ్లోరా తెలియజేసారు. ఈ కార్యక్రమాన్ని ఆదర్శ్ కళాశాల ఎ సి డిజిటల్ సెమినార్ హాల్లో కరస్పాండెంట్, సెక్రెటరీ టి. తియెఫిలస్ ప్రారంబించారు. ఈ అవగాహన సదస్సులో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నుండి రహమతుల్లా, సంతోష్ అతని బృందం పాల్గొని సీపీఆర్ గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. రహమతుల్లా ప్రదమ చికిత్స చేసేవారికి సూచనలు ఇస్తూ సిపీఆర్ ప్రాదాన్యత, గుండెపోటును నిర్ధారించడానికి ప్రయోగాత్మకంగా చెబుతూ శ్వాసకోశను పరక్షించే సమయములో చేపట్టాల్సిన అంశాలను వివరించారు.

ఈ సందర్భంగా కరస్పాండెంట్, సెక్రెటరీ టి. తియెఫిలస్ విద్యార్థుల నుద్దేశించి మాట్లాడుతూ హృదయశ్వాసకోశ పునరుజ్జీవనం పై ప్రతీ విద్యార్థికి అవగాహన ఉండాలని సూచించారు. ఈ సదస్సులొ కళాశాల వైస్ ప్రిన్స్ పాల్స్ శ్రీనివాసరావు, రాజ్ కుమార్, ఎ.ఓ రవిబాబు, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది మరియు 200 మందికి పైగా విద్యార్దులు పాల్గొన్నారు. ఎన్.ఎస్.ఎస్ మూడు యూనిట్ల ఆఫీసర్లు జి.మంజుల, డి.ఎస్.ప్రదీప్, ఎన్.సంధ్యారాణి పర్యవేక్షించారు.

అంబుజా గంగవరం గ్రైండింగ్ యూనిట్ ఏర్పాటుతో కలిగే అనర్థాలపై సదస్సు

విశాలాంధ్ర - పెదగంట్యాడ: 75వ వార్డులో ఉన్న శీకువానిపాలెం గ్రామంలో గ్రామ కమిటీ ఆధ్వర్యంలో అంబుజా గంగవరం సిమెంట్ గ్రైండింగ్ యూనిట్ ఏర్పాటు, దాని వలన స్థానికులకు ఎదురయ్యే ఇబ్బందుల పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు అతిథిగా హాజరైన 75వ వార్డు కార్పొరేటర్, జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు పులి లక్ష్మిబాయి, పులి వెంకట రమణా రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇది స్థానిక గ్రామ ప్రజలకు ఇబ్బందికరమైన విషయం అని

దీనిని స్థానిక శాసన సభ్యుల దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని ప్రజలు కూడా ముక్త కంఠంతో దీనిని ఖండిస్తున్నా రన్నారు. అంబుజా సిమెంట్ గ్రైండింగ్ యూనిట్ వ్యతిరేక పోరాట కమిటీ తరపున పులి వెంకట రమణారెడ్డి, ధర్మాల కనక రెడ్డి,నామాల అర్జున్, ప్రకాష్ పాల్గొన్నారు. ఈ సమావేశములో గ్రామ పెద్దలు పిల్లి మహాలక్ష్మీ, అండిబోయిన రాము నాయుడు సారిపల్లి నాయుడు,అప్పారావు, అప్పల రాజు,చిన్న, నాయకులు భాస్కర్ రావు, యువకులు,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రూ.200 కోట్ల గ్రీన్ మున్సిపల్ బాండ్ బాండ్ పబ్లిక్ ఇష్యూ లిస్టింగ్

విశాలాంధ్ర - విశాఖపట్నం: నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా (ఎన్ఎస్ఇ) ఈ రోజు గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ సమక్షంలో సూరత్ మునిసిపల్ కార్పొరేషన్ (ఎస్ఎంసి) గ్రీన్ మునిసివల్ బాండ్ల పబ్లిక్

ఇష్యూ లిస్టింగ్ వేడుకను నిర్వహించింది. ఈ కార్యక్రమంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ అధికారుల, పర్యావరణ వ్యవస్థ నుండి ఇతర ముఖ్య సీనియర్ ప్రముఖులు పాల్గొన్నారు. 100 కోట్ల బేస్ ఇష్యూ సైజు మరియు అదనంగా 100 కోట్ల గ్రీన్-షూ ఎంపికతో కూడిన ఈ పబ్లిక్ ఇష్యూ, బేస్ ఇష్యూకంటే ఎనిమిది రెట్లు ఎక్కువ సబ్స్క్రిప్షన్ పొందింది. ఇది పెట్టుబడిదారుల బలమైన విశ్వాసాన్ని, అలాగే గ్రీన్ మునిసిపల్ ఇన్వెస్ట్మెంట్ సాధనాలపై పెరుగుతున్న ఆసక్తిని ప్రతిబింబి స్తోంది.

ఈ జాబితా ద్వారా సూరత్, గుజరాత్ రాష్ట్రం నుండి తొలి మునిసిపల్ కార్పొరేషన్గా, మరియు పబ్లిక్ ఆఫరింగ్ ద్వారా మునిసివల్ బాండ్ మార్కెట్ను యాక్సెస్ చేసిన భారతదేశంలో రెండవ నగరంగా నిలిచింది. ఈ జారీ ద్వారా సమీకరించబడిన నిధులు, వాతావరణ మార్పులను ఎదుర్కొనే సామర్థ్యమున్న కీలక పట్టణ మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు కేటాయించబడతాయి:

జివిఎంసి టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్‌కు 28 వినతులు

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ లో 28 వినతులు వచ్చాయని జీవీఎంసీ చీఫ్ సిటీ ప్లానరు ఎ.ప్రభాకారరావు తెలిపారు. శుక్రవారం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయం లో సిపి లు, డీసీపీలు, ఏసీపీ లతో కలిసి ప్రత్యేకంగా టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చీఫ్ సిటీ ప్లానరు మాట్లాడుతూ జీవీఎంసీ లో ప్రతి సోమవారం నిర్వహిస్తున్న %ూ+=ా% కార్యక్రమం లో జివిఎంసి పట్టణ ప్రణాళికా విభాగానికి సంబంధించి ప్రజల నుండి అధికంగా ఫిర్యాదులు నమోదవుతున్నందున, జివిఎంసి పట్టణ ప్రణాళికా విభాగానికి సంబంధించి ప్రజల నుండి ఫిర్యాదులు/ వినతులను స్వీకరించేందుకు గానూ ప్రత్యేకంగా ప్రతి శుక్రవారం టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. శుక్రవారం టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమానికి సంబంధించి 28 వినతులు స్వీకరించడం జరిగినదని, అందులో ముఖ్యంగా 1వ జోన్ కు 01, 2వ జోన్ కు 06, 3వ జోన్ కు 05, 4వ జోన్ కు 02, 5వ జోన్ కు 06,

6వ జోన్ కు 05, 8వ జోన్ కు 03 వినతులు వచ్చాయని తెలిపారు. స్వీకరించిన వినతులను /ఫిర్యాదులను నిర్ణీత సమయంలో టౌన్ ప్లానింగు అధికారులు వెంటనే స్పందించి పరిష్కరించాలని ఆదేశించడమైనదన్నారు. పట్టణ ప్రణాళికా విభాగమునకు సంబంధించి ఫిర్యాదులు, అర్జీలు మొదలైనవి ప్రతి శుక్రవారం టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరం కార్యక్రమంలో ప్రజలు నమోదు చేసుకోవచ్చునని తెలిపారు.

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం

-భగత్ సింగ్ స్ఫూర్తితో ఎ.యు.లో ఏర్పాటు

విశాలాంధ్ర - విశాఖ సిటీ: ఆంధ్ర విశ్వవిద్యాలయం శత జయంతి ఉత్సవాల సందర్భంగా భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్.ఎఫ్.ఐ) ఆంధ్ర యూనివర్సిటీ కమిటీ ఆధ్వర్యంలో యూనివర్సిటీలోని టి.ఎల్.ఎన్. సభా హాల్ లో శుక్రవారం భగత్ సింగ్ స్ఫూర్తితో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఎ. యు. వి సి జి. పి. రాజశేఖర్ ముఖ్య తిధిగా పాల్గొని శిబిరాన్ని ప్రారంభించారు. కార్యక్రమాన్ని ఆయన మాట్లాడుతూ స్వచ్ఛందంగా పాల్గొని రక్త దానం చేసిన విద్యార్థులను ముందుగా అభినందించారు. రక్తదానం వంటి మానవతావాద కార్యక్రమాలు విశ్వవిద్యాలయ సంస్కృతిని ప్రతిబింభిస్తాయన్నారు. శతాబ్ది ఉత్సవాలను మరింత వైభవంగా నిర్వహించేందుకు విద్యార్థుల నుంచి సంపూర్ణ సహకారాన్ని ఈ సందర్భంగా ఆయన కోరారు. విద్యార్థులు భగత్ సింగ్ వంటి స్వతంత్ర సమరయోధుల స్ఫూర్తితో భవిష్యత్తును నిర్మించుకోవాలని సూచించారు. ఆంధ్ర యూనివర్సిటీ వందేళ్ల ఉత్సవాలలో భాగంగా భగత్ సింగ్ మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించిన యూనివర్సిటీ ఎస్.ఎఫ్.ఐ కమిటీని ప్రశంసించారు. మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులకు, సమాజానికి బాసటగా నిలవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో 126 మంది యూనివర్సిటీ విద్యార్థులు రక్త దానం చేశారు. వారికి వైస్ ఛాన్సలర్ సర్టిఫికెట్స్ అందించి అభినందించారు. కార్యక్రమంలో ఎస్.ఎఫ్.ఐ రాష్ట్ర అధ్యక్షులు పి. రామ్మోహన్ రావు, జిల్లా కార్యదర్శి ఎల్.జె. నాయుడు, జిల్లా అధ్యక్షులు జి. అజయ్, యూనివర్సిటీ కమిటీ కార్యదర్శి డి. వెంకటరమణ, అధ్యక్షులు ఎం. కుసుమాంజలి, నాయకులు ప్రగతి, సోమేష్, తరుణ్, హరిణి, హర్షిత్, నరేష్, సునీల్, యూనివర్సిటీ విద్యార్థులు పాల్గొన్నారు.

గూగుల్ డేటాకి దళితుల భూములే కావాలా?

ఎస్సీలను బలి పశువులు చేయొద్దు
పచ్చని పంట పొలాలు కేటాయించడం సిగ్గు చేటు
ఈ భూముల్లో ఐటి కంపెనీలకు కేటాయించడం సరికాదు

విశాలాంధ్ర - ఆనందపురం: ఆనందపురం మండలం తర్లువాడ గ్రామంలోని ఎస్సిలు గత యాభై సంవత్సరాల నుండి సాగు చేసుకొని జీవిస్తున్న పచ్చని పంట భూములను గూగుల్ డేటా సెంటర్ కోసం కేటాయించడం తగదని ఇది దుర్మార్గమైన కులదురంకార చర్య అని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అండ్ర మాల్యాద్రి అన్నారు. గూగుల్‌కు కేటాయించిన భూములను తర్లువాడ గ్రామంలోని దళిత రైతులతో సంఘం విశాఖ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎం సుబ్బన్న, చిరంజీవిలతో కలిసి పరిశీలించారు. ఈ సంధర్భంగా మాల్యాద్రి మాట్లాడుతూ 1971లో ప్రధాని ఇందిరా గాంధీ కాలంలో గ్రామంలోని ఎస్ సి రైతులకు ఒక్కొక్కరికీ 2 ఎకరాల చొప్పున డి పట్టాలు మంజూరు చేశారని, అప్పటి నుంచి రైతులు ఆ భూముల్లో వరి, జీడి, మామిడితో పాటు అంతర వంటలైన బీర, వంగ, బెండ, బొప్పాయి, పూలు, ఆకుకూరలు, కాయగూరలు మొదలగు పంటలు పండిస్తూ జీవనోపాధి పొందుతున్నారని తెలిపారు. ఎస్ సి కార్పోరేషన్ వీరి బావులు, బోరింగ్‌లు కూడా

కేటాయించి అభివృద్ధి చెయ్యడం జరిగిందన్నారు. ఉమ్మడి విశాఖ జిల్లాలో సుమారు 480 ఎకరాల భూములను గూగుల్, సిఎఫ్, రైడెన్ ఇన్ఫోటెక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వంటి కంపెనీలకు అప్పగించేందుకు ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోందని ఇవన్నీ ఎస్ సి, ఎస్ టి పేదలకు చెందినవే కావడం బాధాకరం అన్నారు.ఎస్ సి రైతులకు అన్యాయం చేస్తే ఊరుకోబోమన్నారు. మండల జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో ఆందోళనలు చేపడతామన్నారు.

టిడిపి నామినేటెడ్, పార్టీ కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారోత్సవం

విశాలాంధ్ర - పద్మనాభం: పద్మనాభం మండలంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మండలంలోని ముఖ్య నేతలకు నామినేటెడ్ పదవులు వరించాయి. మండలంలోని టిడిపి నాయకులు శ్రేణులు మద్దతుతో మరికొంతమంది నాయకులు పార్టీ కార్యవర్గ సభ్యులుగా సభ వేదిక స్థానిక ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ప్రమాణ స్వీకారం చేయించారు. ప్రమాణ స్వీకారానికి ముందు పలువురు నేతలు ప్రసంగించారు. అనంతరం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత స్థానిక నేతలను పార్టీ కోసం కష్టపడిన వారిని గుర్తించి వారికి నామినేటెడ్ పదవులు ఇవ్వడం జరిగింది అని, అలాగే పార్టీలోని మండల అధ్యక్షుడు దగ్గరనుంచి కిందిస్థాయి కార్యవర్గ సభ్యుల వరకు కార్యవర్గాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ముచ్చటగా మూడోసారి కోరాడ రమణ టిడిపి మండల అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు, మండల ఉపాధ్యక్షుడిగా ఎస్ రాము, ప్రధాన కార్యదర్శిగా ఏ గంగరాజు, కార్యనిర్వాహక కార్యదర్శిగా కే లక్ష్మి, ఎస్ పైడి నాయుడు, వి శ్రీనివాసరావు, కార్యదర్శులుగా కే కృష్ణప్పడు, ఎం అప్పల రమణ, వి మోహన్ కోశాధికారిగా జి ప్రసాదరావులు తో సభ వేదికపై ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ప్రమాణ స్వీకారం చేయించారు. ఏఎంసీ వైస్ చైర్మన్ గా పి జగన్నాథం , డైరెక్టర్లుగా వీ నందిని, కె లక్ష్మి, ఏ తాతాజీ, పిఎసిఎస్ చైర్మన్గా బిఎస్ శ్రీనివాస్, ఎం అప్పలనాయుడు (అన్నమయ్య), జె గణేష్, కే శ్రీరాములు లు నియమించబడ్డారు. వీరందరికీ సభా వేదికపై సాలువలతో కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం పద్మనాభం ఘాట్ రోడ్డుపై విద్యుత్ దీపాలను ఏర్పాటు

చేయాలని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుకు పద్మనాభం ఎంపీటీసీ కే లక్ష్మీ ఎర్రి నాయుడు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ జడ్పిటిసి కే దామోదర్ రావు, మాజీ మండలాధ్యక్షుడు కే నగేష్ కుమార్, కే సత్యనారాయణ, టిడిపి మండల ఇన్చార్జి కే రామరాజు, టిడిపి పార్టీ ముఖ్య నాయకులు ఇతర మండలాల నుంచి వచ్చిన నాయకులు, అభిమానులు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల నైట్ స్టడీ పరిశీలన

విశాలాంధ్ర - ఆనందపురం: ఆనందపురం మండలం వెల్లంకి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థుల నైట్ స్టడీ నిర్వహణను అబ్జర్వ్ చేయడానికి మండల స్థాయి అధికారులు ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి జోగేంద్రనాథ్, ఆనందపురం హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు కామేశ్వరరావు వెల్లంకి ప్రధాన ఉపాధ్యాయులు దాడిశెట్టి రమేష్ కుమార్ సహా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సిబ్బంది మొత్తం నైట్ విజిట్స్ నిర్వహించారు. విద్యార్థుల శిక్షణ, చదువుకి సంబంధించిన పద్ధతులు, సమయ వినియోగంపై పరిశీలనతో పాటు, వారి తల్లిదండ్రులతో కూడా సమన్వయం చేశారు. తల్లిదండ్రులను విద్యార్థులు సమర్థవంతంగా, టైం వృథా కాకుండా చదువుకోవడానికి ప్రోత్సహించమని కోరారు. ఈ చర్య ద్వారా విద్యార్థులకు మోటివేషన్ కలుగుతుంది అని అధికారులు చెప్పారు.

సరికొత్త స్కోడా ఆక్టావియా ఆర్ఎస్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - విశాఖపట్నం: భారతదేశంలో 25 ఏళ్ల ప్రయాణాన్ని సంబరాలుగా జరుపుకుంటున్నసందర్భంగా స్కోడా ఆటో ఇండియా నిజమైన లెజెండ్ అయిన సరి-కొత్త ఆక్టోవియా ఆర్ఎస్ మోడల్‌ను తిరిగి తీసుకొ చ్చింది. పూర్తిగానిర్మించిన యూనిట్ గా పరిమిత సంఖ్యలో అందుబాటులో ఉన్న ఆక్టోరియా ఆర్ఎస్ సరిలేని డ్రైవింగ్ డైనమిక్స్‌ని, బోల్డ్ డిజైన్‌ను, ఇంకా ఎక్కడా తగ్గని ఆర్ ఎస్ స్పిరిట్‌ను అందిస్తూ, దేశంలో ఈ పునరాగమనాన్ని నిరూపిస్తూ ఆసక్తి గల వారికి ఎక్స్‌క్లూజివ్ ఐకాన్‌గా నిలుస్తోందని ఆవిష్కరణను పురస్కరించుకొని అని స్కోడా ఆటో ఇండియా బ్రాండ్ డైరెక్టర్, ఆశిష్ గుప్తా అన్నారు. ఆక్టోరియా ఆర్ఎస్ మోడల్‌కు వచ్చిన స్పందన అద్భుతంగా ఉంది. డ్రైవింగ్ ప్రియుల్లో ఈ గొప్ప మోడల్ సరికొత్త ఆసక్తిని వెలికితీసి, అంతర్జాతీయంగా మోడల్‌కు ఉన్న అభిమాన గణం సత్తాను మరోసారి నిరూపించిందన్నారు. భారతదేశంలో స్కోడా ఆటో వారి 25 ఏళ్ల వైభవాన్ని వేడుకగా జరుపుతూ, ప్రపంచస్థాయి కార్లను గొప్పగా అందించడానికి మా అంకితభావంతో కృషి చేస్తున్నట్లు చెప్పారు.

ఫెస్టివ్ ప్యాక్‌లను విడుదల చేసిన బకార్డి ఇండియా

విశాలాంధ్ర - విశాఖపట్నం: బకార్డి ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కు చెందిన లెగసీ ప్రీమియం ఇండియన్ విస్కీ, ఈ సీజన్ కోసం తన లిమిటెడ్ ఎడిషన్ పండుగ ప్యాక్‌లను ఆవిష్కరించింది. భారతదేశంలోని శక్తి వంతమైన వైవిధ్యాన్ని సంగ్రహించడానికి రూపొందించబడిన ప్రతి ప్యాక్, విభిన్న రాష్ట్రం నుండి ప్రేరణ పొందుతుంది. అద్భుతమైన, వినూత్న ప్యాకేజింగ్ ద్వారా ప్రాంతీయ కళారూపాలు, సాంస్కృతిక కథలను వేడుక చేస్తుంది. మధ్యప్రదేశ్‌లోని చందేరి నేత నుండి రాజస్థాన్‌లోని పిచ్‌వై, సూక్ష్మ చిత్రాల వరకు, ఈ కలెక్షన్ భారతదేశ గొప్ప కళాత్మక వారసత్వానికి నివాళి అర్పిస్తుంది, పండుగ సీజన్ స్ఫూర్తితో సంప్రదాయాన్ని మిళితం చేస్తుంది. బకార్డి ఇండియా డొమెస్టిక్ డార్క్ స్పిరిట్స్ సీనియర్ బ్రాండ్ లీడ్ శ్రీకాంత దాష్ మాట్లాడుతూ, "లెగసీ విస్కీతో, మేం భారతదేశ ప్రీమియం విస్కీ ల్యాండ్‌స్కేప్‌ను పునర్నిర్వచిస్తున్నాం. భారతీయ, స్కాటిష్ మాల్ట్ లను ఎంపిక చేసిన భారతీయ ధాన్యాలతో కలిపి స్వదేశీ మిశ్రమాన్ని సృష్టిస్తున్నాం. ఇటీవల ప్రపంచ ప్రశంస లతో గుర్తింపు పొందిన లెగసీ భారతదేశ అభిరుచి, హస్తకళలను ప్రతిబింబిస్తుంది, వేడుక స్ఫూర్తిని ప్రతిబింబి స్తుంది. వివిధ రాష్ట్రాల కథల నుండి ప్రేరణ పొందిన మా లిమిటెడ్-ఎడిషన్ ప్యాక్‌లతో మేం దేశ గొప్ప సాంస్కృ తిక వారసత్వాన్ని వేడుక చేస్తున్నాం. అదే సమయంలో వినియోగదారులకు వారి ప్రియమైన వారితో సీజన్‌ను ఆస్వాదించడానికి ఒక ప్రత్యేకమైన, చిరస్మరణీయ మార్గాన్ని అందిస్తున్నాం" అని అన్నారు.

సింహాచలంలో ఆర్జిత సేవలు రద్దు

విశాలాంధ్ర-సింహాచలం: ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహలక్ష్మీ నృసింహ స్వామి వారి దేవాలయంలో పాంచరాత్ర ఆగమశాస్త్రం ప్రకారం 20న సోమవారం నరక చతుర్దశి (సర్వేషాం దీపావళీ) సందర్భంగా రాత్రి గం.07.00ల వరకు , తేది.21న మంగళవారం దీపావళీ అమావాస్య సందర్భంగా సాయంత్రం గం.06.00ల వరకు మాత్రమే భక్తులకు దర్శనం లభించును. రెండు రోజులు రాత్రి ఆరాధన సేవ టికెట్లు రద్దు చేయబడినవి అని ఇంచార్జ్ కార్యనిర్వహణాధికారి వి త్రినాధరావు తెలిపారు. శ్రీ స్వామి వారి దేవాలయము నందు తేది.22.10.2025న బుధవారం స్వాతి హెూమం సందర్భంగా సహస్రం, గరుడసేవ టికెట్లు రద్దు చేయబడును. నిత్య కళ్యాణం మాత్రమే జరుగును. శ్రీ స్వామి వారి దేవాలయము నందు తేది.23.10.2025 నుండి తేది.27.10.2025 వరకు "శ్రీ మణవాళ మహామునుల తిరునక్షత్రం" జరుగును. కావున పై తేదిలలో శ్రీ స్వామి వారి ఆర్జిత సేవలైన సహస్రనామార్చనం, స్వర్ణపుష్పార్చనం, గరుడ సేవ, నిత్య కళ్యాణం సేవలు రద్దు చేసినట్లు ఆలయ అధికారులు పేర్కొన్నారు.

విమ్స్ డైరెక్టర్ డాక్టర్ రాంబాబుకు ఘన సత్కారం

విశాలాంధ్ర - విశాఖపట్నం: విశాఖ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ డైరెక్టర్ డాక్టర్ కే.రాంబాబును ఆసుపత్రి సిబ్బంది ఘనంగా సత్కరించారు. ఈ మేరకు శుక్రవారం ఆసుపత్రి సమావేశ మందిరంలో సన్మాన సభను నిర్వహించారు. విమ్స ఆస్పత్రి ఔట్సోర్సింగ్ సిబ్బందికి ఐదేళ్లుగా పెండింగ్ ఉన్న పీఎఫ్ డబ్బులను ఆయన చొరవతో తిరిగి సిబ్బంది ఖాతాలో జమ చేసినందుకు గాను కృతజ్ఞత తెలియజేస్తూ ఘనంగా సత్కరించారు. ఆయన ఆధ్వర్యంలో విమ్స ఆస్పత్రిలో పనిచేయటం చాలా సంతోషమని సిబ్బంది తెలియజేశారు.. ఆయన డైరెక్టర్ అయిన తరువాత ఆసుపత్రి అభివృద్ధితో పాటు సిబ్బంది యోగక్షేమాలను కొనియాడారు. ఆస్పత్రికి గాని సిబ్బందికి గాని ఏ సమస్య వచ్చినా ఆయనకు ఉన్నత అధికారులతో ఉన్నటువంటి సత్సంబంధాలు ద్వారా వేగంగా పరిష్కారం అవుతున్నాయి అన్నారు.. ఈ మధ్యకాలంలో వైద్యులు జీతాలు పెరగటం అయితేనేమి ఐదేళ్ల పెండింగ్ ఉన్న పీఎఫ్ డబ్బులు తిరిగి ఖాతాల్లో జమ కావటం అయితేనేమి ఇదంతా ఆయన చేసిన కృషి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాస్ కుమార్, ఆర్ఎంవో డాక్టర్ శిరీష, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ బాధ్యత, ఆస్పటల్ అడ్మినిస్ట్రేటర్ డాక్టర్ మనోజ్ తదితరులు పాల్గొన్నారు.